RNI NO.APTELU/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 26 । జూన్ । 2026

ఇంటింటి ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం ప్రజలంతా సహకరించి ఓటు నమోదు చేసుకోవాలి : మహమ్మద్ గౌస్

మండల పరిధిలోని జరుగుతున్న ఓటరు సవరణ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహనా

మండలంలో ఇంటింటి ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం ప్రజలంతా సహకరించి ఓటు నమోదు చేసుకోవాలి : మహమ్మద్ గౌస్

మండల పరిధిలోని జరుగుతున్న ఓటరు సవరణ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహనా

పెంచేందుకు ఇంటింటికి వెళ్లి వారికి ఓటరు సవరణ ప్రక్రియ గురించి వివరిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండి గౌస్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటికి వచ్చే బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) మరియు ఎన్నికల సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటర్లు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు లేదా ఇతర అవసరమైన గుర్తింపు పత్రాలను సిద్ధంగా ఉంచుకుని నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదని, అర్హుల ఓట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు కాకుండా అధికారులు, ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్, ప్రశాంతినగర్ సర్పంచ్ అజ్మీరా లైలా, ఈవివిధ పార్టీల ముఖ్య నాయకులు, బిఎల్ఓ లు పాయం వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, తాటి వరప్రసాద్, ఫహీమ్ పాషా ఘంటసాల దుర్గారావు, దంచలపూడి సరిత, చిన్న, సలీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.